కార్గో విమానాలకు ప్రత్యామ్నాయం..'ఆకాశ నౌక'

కర్బన ఉద్గారాలకు ప్రత్యామ్నాయం.. విహంగ నిర్మాణం

- వాతావరణంలోకి విడుదలవుతున్న కర్బన ఉద్గారాల కారణంగా భూతాపం పెరిగిపోతుంది. ఈ ఉద్గారాల కారణంగా వాతావరణ మార్పులు జరిగి ధ్రువప్రాంతాల్లో మంచు కరిగి, సముద్ర జలాలు వేడెక్కి జీవావరణానికే ముప్పు వాటిల్లుతుంది.
- ఈ క్రమంలోనే విమానాల స్థానంలో ముఖ్యంగా కార్గో విమానాలకు ప్రత్యామ్నాయంగా ఏడెనిమిది దశాబ్దాల కిందటివరకు వినియోగించిన ఎయిర్‌షిప్స్‌ను (ఆకాశ నౌక) తీసుకురావాలని శాస్త్రవేత్తలు కసరత్తు ప్రారంభించారు.
- 2.5 శాతం కర్బన ఉద్గారాలు విమానాల కారణంగానే విడుదలవుతున్నట్టు నివేదికలు చెప్తున్నాయి.

ఏమిటీ ఎయిర్‌షిప్?

- తిమింగళం ఆకారంలో హైడ్రోజన్ వాయువుతో నిండిన బెలూన్ ద్వారా సుదూర ప్రాంతాలకు మనుషులను, సరుకులను రవాణా చేయడానికి వినియోగించే విహంగ నిర్మాణమే ఎయిర్‌షిప్.
- గాలి కంటే తక్కువ బరువు ఉండే హైడ్రోజన్ వాయువును ఎయిర్‌షిప్ బెలూన్లో తొలుత వాడేవారు. అయితే హైడ్రోజన్‌కు మండే స్వభావం ఎక్కువగా ఉండటంతో ఆ తర్వాత హీలియంను వినియోగించారు.

పొంచి ఉన్న సవాళ్లు

- హీలియం లభ్యత: ఎయిర్‌షిప్స్‌లో ఇంధనంగా వాడే హీలియం భూమిపై తక్కువగా లభ్యమవుతుంది.

అధిక ఖర్చు : 1 కిలో సరుకును మోయడానికి 1 క్యూబిక్ మీటర్ హీలియం అవసరమవుతుంది. దీనికి రూ. 3 వేల వరకు వెచ్చించాల్సి రావచ్చు.

సరుకు రవాణా : సరుకు రవాణా జరిగేటప్పుడు ఎలాంటి అవాంతరాలు కలగనప్పటికీ సరుకును ఎయిర్‌షిప్స్‌లోకి ఎక్కించడం, దించడం సమయంలో వాహకనౌక బరువును సమతుల్యంతో (బ్యాలెన్స్‌డ్‌గా) నిలపగలగాలి. లేకపోతే కూలిపోయే ప్రమాదం ఉంది.

- వేగం కూడా మరో ప్రధాన సమస్యగా మారింది.
- సరికొత్త ఎయిర్‌షిప్ తయారీకి ఇప్పటికే ఫ్రాన్స్‌కు చెందిన ఫ్లయింగ్ వేల్స్ అనే కంపెనీ ఫ్లయింగ్ క్రేన్ పేరిట 200 మీటర్ల పొడవున్న ఎల్‌సీఏ60టీ హీలియం ఎయిర్‌షిప్‌ను ఇప్పటికే అందుబాటులోకి తీసుకొచ్చింది.
- రాకెట్ విడి భాగాలు, పవర్‌లెన్ టవర్లు, టర్బైన్ బ్లేడ్లు, ఏజెన్సీ ఏరియాలకు తాత్కాలిక దవాఖాన భవనాలు, కర్మాగారాలకు అడవుల నుంచి కలప తదితర రవాణాకు దీన్ని వినియోగిస్తున్నారు.
- ఏరోస్ అనే మరో కంపెనీ కూడా ఈ తరహా ఎయిర్‌షిప్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది.

మళ్లీ ఇప్పుడు ఎందుకు తీసుకువస్తున్నారు?

- 1937 మే 6న అమెరికాలో హిండెన్‌బర్గ్ ఎయిర్‌షిప్ హైడ్రోజన్ గ్యాస్ లీకవడం, అప్పుడే ఎలక్ట్రోస్టాటిక్ డిశ్చార్జీ సిస్టమ్‌లో చిన్న నిప్పురవ్వలు ఏర్పడటంతో జరిగిన ప్రమాదంలో 36 మంది మరణించారు.
- ఈ దుర్ఘటన జరిగిన తర్వాత ఎయిర్‌షిప్ వినియోగాన్ని పెద్దమొత్తంలో తగ్గించారు. అలాగే విమానాలతో పోలిస్తే వేగంలో ఎయిర్‌షిప్‌లు వెనుకబడటంతో క్రమంగా ఇవి కనుమరుగయ్యాయి.

జాతీయ విద్యా దినోత్సవం

- భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రిగా సుదీర్ఘకాలం పనిచేసిన మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకుని ఏటా నవంబరు 11న జాతీయ విద్యా దినోత్సవం నిర్వహిస్తున్నారు.
- జాతీయ విద్యా దినోత్సవం తొలిసారి 2008, నవంబర్ 11న నిర్వహించారు.
- విద్య ప్రాథమిక హక్కు – భారత రాజ్యాంగంలో ప్రకరణ 21 (ఎ) ప్రకారం 14 సంవత్సరాల లోపు పిల్లలకు ఉచిత నిర్బంధ విద్యను అందించాలి.

సాక్షర భారత్ : కేంద్రప్రభుత్వం సాక్షర భారత్ కార్యక్రమం ద్వారా వయోజన అక్షరాస్యతను ప్రోత్సహించడంతో పాటు సార్వత్రిక ప్రాథమిక విద్యను అందిస్తుంది.

దేశీయ విద్యారంగంలో పురోగతి

- 1986లో నూతన విద్యావిధానం, 2020లో నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీల కారణంగా నాడు దేశంలో 12శాతం ఉన్న అక్షరాస్యత నేడు 77.7శాతానికి చేరింది.
- 1956లో కేవలం 33 విశ్వవిద్యాలయాలే ఉండేవి. రెండో పంచవర్ష ప్రణాళిక నాటికి 41 యూనివర్సిటీలు, 1050 కాలేజీలు వచ్చాయి.
- 1961–62 మధ్యకాలంలో 53 విశ్వవిద్యాలయాలు, 1783 కళాశాలలు అందుబాటులోకి వచ్చాయి.
- అఖిల భారత విద్యా సర్వే నివేదిక ప్రకారం, నేడు దేశంలో 1043 వర్సిటీలు, 42,343 కళాశాలలతో పాటు మరో 11,779 విద్యాసంస్థలు ఉన్నాయి. వాటిలో 78.6 శాతం కళాశాలలు ప్రైవేట్ రంగంలో కొనసాగుతున్నాయి.
- 2020–21 నివేదిక ప్రకారం, దేశంలోని 18–23 ఏళ్ల వారిలో 28.4 శాతమే ఉన్నత విద్యను అభ్యసిస్తున్నారు.
- పురుషుల్లో ఉన్నత చదువులు చదివేవారు 28.3 శాతమైతే, మహిళల్లో అలాంటి వారు 28.5శాతం ఉన్నట్లు తేలింది. ఎస్సీల్లో 25.9 శాతం, ఎస్టీల్లో 21.2 శాతం వివిధ కోర్సుల్లో చేరినట్లు ఆ నివేదిక విశ్లేషించింది.

విద్యారంగంలో ఉన్న సవాళ్లు

- బోధన సిబ్బంది నియామకాల్లో జాప్యం: వివిధ సంఘాలు, జాతీయ విద్యా విధానాలు చేసిన సూచనలు పూర్తిగా ఆచరణలోకి రాకపోవడంతో దేశీయ విద్యారంగం నేడు అనేక సవాళ్లను ఎదుర్కొంటుంది. దేశంలోని ప్రతిష్ఠాత్మక కేంద్రీయ విశ్వవిద్యాలయాల్లో, రాష్ట్ర విశ్వవిద్యాలయాల్లో బోధన సిబ్బంది నియామకాల్లో విపరీతమైన జాప్యం చోటుచేసుకుంటుంది.

నిధుల లేమి : కొఠారి కమిషన్ జీడీపీలో ఆరు శాతాన్ని విద్యాభివృద్ధికి వెచ్చించాలని సిఫారసు చేయగా, దానికి అనుగుణంగా బడ్జెట్ కేటాయింపులో కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు తగిన ప్రాధాన్యం ఇవ్వట్లేదు.

మౌలిక సదుపాయాల లేమి : పరిశోధనలకు అనువైన వాతావరణం, నిధులు, ప్రోత్సాహకాలు కొరవడుతున్నాయి. కొవిడ్ 19 నేపథ్యంలో విద్యావ్యవస్థలో సాంకేతిక అంశాలకు ప్రాధాన్యం ఏర్పడింది. అయినాసరే బోధన, అభ్యసన వనరులకు సంబంధించి తగిన వసతులు కల్పించట్లేదు.

మౌలానా అబుల్ కలాం ఆజాద్

- 1888, నవంబర్ 11న అఫ్గానిస్తాన్‌లోని మక్కాలో జన్మించారు. ఈయన్ను స్వతంత్ర భారతదేశపు ప్రధాన వాస్తుశిల్పిగా కూడా అభివర్ణిస్తారు.
- వృత్తిపరమైన శిక్షణకు ప్రాధాన్యం ఇచ్చి విద్యా రంగంలో పలు మార్పులు తీసుకొచ్చారు.
- 1947 నుంచి 1958 వరకు కేంద్ర విద్యా శాఖ మంత్రివర్యులుగా పనిచేశారు. స్వతంత్ర భారతంలో ఎక్కువకాలం ఆ బాధ్యతలు నిర్వర్తించింది ఈయనే.
- ఆజాద్ హయాంలోనే 1948లో డాక్టర్ రాధాకృష్ణన్ అధ్యక్షతన యూనివర్సిటీ ఎడ్యుకేషన్ కమిషన్ ఏర్పాటైంది.
- 1954లో విశ్వవిద్యాలయాల నిధుల సంఘాన్ని (యూజీసీ) ఈయన హయాంలోనే నెలకొల్పారు.
- 1964లో డీఎస్ కొఠారి అధ్యక్షతన ఎడ్యుకేషన్ కమిషన్ కొలువుతీరింది. ఈ కమిషన్ ఏర్పాటుకు పూర్వరంగాన్ని ఆజాదే సిద్ధం చేశారు.
- ప్రతిష్ఠాత్మకమైన బెంగళూరులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్‌తో పాటు పలు ఐఐటీలు, ఐఐఎంలు, విశ్వవిద్యాలయాలు వంటి ఉన్నత విద్యాసంస్థలు ఆరంభమైందీ ఆజాద్ హయాంలోనే.

నల్సా కార్యనిర్వాహక అధ్యక్షుడిగా జస్టిస్ బీఆర్ గవాయ్

- జాతీయ న్యాయసేవల ప్రాధికార సంస్థ (ఎన్ఎల్ఎస్ఏ–నల్సా) కార్యనిర్వాహక అధ్యక్షుడిగా సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ నియమితులయ్యారు.
- లీగల్ సర్వీసెస్ అథారిటీస్ యాక్ట్ 1987లోని సెక్షన్ 3(2)(బి)కింద దఖలు పడిన అధికారాలను అనుసరించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆయన్ను పదవిలో నియమించారు.
- ఇప్పటివరకు ఈ పదవిలో ఉన్న జస్టిస్ సంజీవ్ ఖన్నా నవంబర్ 12న సుప్రీంకోర్టు 51వ ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టిన నేపథ్యంలో న్యాయమూర్తుల్లో సీనియారిటీ పరంగా రెండో స్థానంలో ఉన్న జస్టిస్ గవాయ్‌ని ఈ కార్యనిర్వాహక అధ్యక్ష స్థానంలో రాష్ట్రపతి నియమించారు.
- సీజేఐ స్థానం నుంచి జస్టిస్ సంజీవ్ ఖన్నా పదవీ విరమణ చేసిన తర్వాత 2025 మే 14న జస్టిస్ బీఆర్ గవాయ్ 52 సీజేఐగా బాధ్యతలు చేపట్టనున్నారు.

జాతీయ న్యాయసేవల ప్రాధికార సంస్థ

- ప్రజలకు ఉచిత న్యాయ సేవలు అందించడానికి న్యాయసేవల పీఠాల చట్టాన్ని 1987లో రూపొందించారు. అయితే, ఈ చట్టాన్ని 2002లో న్యాయ సేవల ప్రాధికార సంస్థ (సవరణ) చట్టంగా మార్చారు.
- దీని ప్రకారం బడుగు, బలహీన వర్గాలకు ఉచిత న్యాయసేవలు అందించడానికి ప్రతి రాష్ట్రంలో లోక్ అదాలత్ (ప్రజా న్యాయపీఠం) లను ఏర్పాటు చేశారు.
- ఖర్చులేకుండా త్వరితగతిన న్యాయం పొందడానికి లోక్ అదాలత్ లు ఉపయోగపడతాయి.
- దీనిలో రెండు సంస్థలు ఉంటాయి. జాతీయ న్యాయసేవల ప్రాధికార సంస్థ, రాష్ట్ర న్యాయసేవల ప్రాధికార సంస్థ.
- రాష్ట్ర న్యాయసేవల ప్రాధికార సంస్థకు అధిపతి (ప్యాట్రన్–ఇన్–చీఫ్)గా రాష్ట్ర హైకోర్టు చీఫ్ జస్టిస్ ఉంటారు. దీనికి కార్యనిర్వాహక చైర్మన్ గా పదవిలో ఉన్న లేదా పదవీ విరమణ చేసిన హైకోర్టు జడ్జిని నియమిస్తారు.
- జిల్లా న్యాయసేవల ప్రాధికార సంస్థకు జిల్లా జడ్జి దీనికి ఎక్స్–అఫీషియో చైర్మన్‌గా ఉంటారు.
- ప్రతి మండలం లేదా కొన్ని మండలాలకు కలిపి మండల లేదా తాలూకా న్యాయసేవల సంఘాలు ఉంటాయి. ఈ పరిధిలో పని చేస్తున్న సీనియర్ సివిల్ జడ్జి దీనికి అధిపతిగా, ఎక్స్–ఆఫీషియో చైర్మన్‌గా ఉంటారు

సంయుక్త మిలిటరీ ఎక్సర్‌సైజ్ ఆస్ట్రాహింద్

- ఇండియన్ ఆర్మీ, ఆస్ట్రేలియన్ ఆర్మీల సంయుక్త సైనిక విన్యాసాలు ఆస్ట్రాహింద్–2024 3వ ఎడిషన్ మహారాష్ట్రలో నవంబర్ 8న ప్రారంభమయ్యాయి. ఇవి నవంబర్ 21 వరకు జరిగాయి.
- ఈ విన్యాసాలను ఇరుదేశాలు ఏటా ఒకదాని తర్వాత మరొకటి నిర్వహిస్తాయి.

ప్రాతినిధ్యం వహిస్తున్న బృందాలు

- 140 మంది సిబ్బందితో కూడిన భారత బృందం ప్రధానంగా డోగ్రా రెజిమెంట్‌కు చెందిన బెటాలియన్, భారత వైమానిక దళానికి చెందిన 14 మంది సిబ్బంది భారత్ తరపున ప్రాతినిధ్యం వహిస్తున్నాయి.
- 10వ బ్రిగేడ్లోని 2వ డివిజన్ 13వ లైట్ హార్స్ రెజిమెంట్ నుంచి 120 మంది ఆస్ట్రేలియన్ ఆర్మీ బృందం ఆస్ట్రేలియా తరపున ప్రాతినిధ్యం వహిస్తుంది.
- ఐరాసా ఛార్టర్‌లోని చాప్టర్ 7 అనుసరించి ఇరుదేశాల్లో శాంతిని నెలకొల్పేందుకు సైనిక విన్యాసాలను నిర్వహించాలి.

ప్రధాన లక్ష్యం

- భారత్ ఆస్ట్రేలియాల మధ్య సైనిక సత్సంబంధాలను బలోపేతం చేయడం, ఇరుదేశాలకు చెందిన సాయుధ దళాల సామర్థ్యాలను సమర్థంగా వినియోగించేందుకు సన్నద్ధం కావడం.
- ఇరుదేశాల మధ్య స్నేహపూర్వక వాతావరణం ఏర్పడుతుంది. అలాగే ఇరుదేశాలు సాంకేతిక పద్ధతులు, విధానాలు జాయింట్ ఎక్సర్‌సైజ్ ద్వారా ఎక్స్‌చేంజ్ చేసుకుంటాయి.
- ఈ విన్యాసాలు కంబాట్ కండిషనింగ్, టాక్టికల్ ట్రైనింగ్, వాలిడేషన్ దశల్లో జరుగుతాయి.
- 2వ ఎడిషన్ విన్యాసాలు ఆస్ట్రేలియాలో జరిగాయి

మల్లవరపు బాలలత
సివిల్స్ ఫ్యాకల్టీ
సీఎస్‌బీ ఐఏఎస్ అకాడమీ,
హైదరాబాద్

విద్య, ఉద్యోగ సమాచారం

సీఈఐఎల్‌లో...

సర్టిఫికేషన్ ఇంజినీర్స్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ (సీఈఐఎల్)లో కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **పోస్టులు:** సీనియర్ ఆఫీసర్, ఇన్‌స్పెక్షన్ ఇంజినీర్, అసోసియేట్
- **విభాగాలు:** హెచ్ఆర్, ఐటీ, క్వాలిటీ అస్యూరెన్స్ తదితరాలు
- **దరఖాస్తు:** ఈ–మెయిల్ ద్వారా
- **చివరితేదీ:** నవంబర్ 27
- **వెబ్‌సైట్:** https://ceil.co.in

ఐఐటీఎంలో....

పుణెలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ట్రాపికల్ మెటియోరాలజీ (Tropical Meteorology) (ఐఐటీఎం)లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 55
- **పోస్టులు:** ప్రాజెక్ట్ అసిస్టెంట్, సీనియర్ ప్రాజెక్ట్ అసోసియేట్, ప్రాజెక్ట్ మేనేజర్ తదితరాలు
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** డిసెంబర్ 5
- **వెబ్‌సైట్:** https://www.tropmet.res.in

పోస్ట్ డిప్లొమా ప్రోగ్రామ్...

హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీలో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **కోర్సు:** పోస్ట్ ఎమ్మెస్సీ డిప్లొమా ప్రోగ్రామ్ ఇన్ రేడియోలాజికల్ ఫిజిక్స్
- **సీట్ల సంఖ్య:** 8
- ఈ కోర్సును ఎంఎన్‌జే ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అంకాలజీ, కిమ్స్ హాస్పిటల్, అమెరికన్ అంకాలజీ ఇన్‌స్టిట్యూట్, ఒమేగా హాస్పిటల్, బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ సహకారంతో ఓయూ అందిస్తుంది.
- **దరఖాస్తు:** ఆఫ్‌లైన్‌లో
- **చివరితేదీ:** డిసెంబర్ 5
- **వెబ్‌సైట్:** https://www.osmania.ac.in

ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

పోటీ పరీక్షల ప్రత్యేకం

- కరెంట్ అఫైర్స్

కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

తెలంగాణ తొలి గిరిజన పోరాటానికి నాయకత్వం వహించినవారు?

నవంబర్ 21 తరువాయి

28. 1997 ఉస్మానియా విశ్వవిద్యాలయంలో 'ప్రాంతీయ అసమానతలు అభివృద్ధి ప్రత్యామ్నాయాలు' పేరుతో సదస్సు ఏర్పాటు చేసింది?
1) సెంటర్ ఫర్ తెలంగాణ రీజినల్ స్టడీస్
2) సెంటర్ ఫర్ తెలంగాణ స్టడీస్
3) తెలంగాణ మహాసభ
4) ఫోరం ఫర్ ఫ్రీడమ్ ఆఫ్ ఎక్స్‌ప్రెషన్

29. వట్టికోట ఆళ్వార్ స్వామికి సంబంధించి సరికానిది గుర్తించండి.
1) తెలుగు తల్లి అనే పత్రికను నిర్వహించారు
2) గుమస్తా సంఘాన్ని స్థాపించారు
3) రిక్షా కార్మికుల సంఘానికి నాయకత్వం వహించారు
4) తెలంగాణ సాయుధ పోరాటంలో వీరోచితంగా పోరాడి అమరుడయ్యారు

30. కింద పేర్కొన్న పత్రికలు, సంపాదకులను జతపరచండి.
ఎ. గోలకొండ 1. శ్రీనివాసరావు
బి. ఫయాం 2. సురవరం ప్రతాపరెడ్డి
సి. కాకతీయ 3. షోయబుల్లా ఖాన్
డి. రయ్యత్ 4. ఉద్దవ్ రావ్
1) ఎ–2, బి–4, సి–1, డి–3
2) ఎ–1, బి–2, సి–3, డి–4
3) ఎ–3, బి–2, సి–4, డి–1
4) ఎ–4, బి–3, సి–2, డి–1

31. కింది వాక్యాల్లో సరికానిది గుర్తించండి.
1) పెద్ద మనుషుల ఒప్పందం ప్రకారం రాష్ట్ర క్యాబినెట్‌లో ఆంధ్ర, తెలంగాణ ప్రాంతాల వారికి మంత్రి పదవులు 50:50 నిష్పత్తిలో ఉండాలి
2) 1953లో భారత ప్రభుత్వం జస్టిస్ ఫజల్ అలీ నేతృత్వంలో రాష్ట్రాల పునర్విభజన కమిషన్‌ను నియమించింది
3) పెద్దమనుషుల ఒప్పందం ప్రకారం భవిష్యత్తులో జరగబోయే నియామకాలన్నీ జనాభా ప్రాతిపదికనే జరుగుతాయి
4) రాష్ట్రపతి ఉత్తర్వుల అమల్లో జరుగుతున్న పొరపాట్లను సరిదిద్ది తెలంగాణ ప్రజలకు జరుగుతున్న అన్యాయాలను నివారించే నిమిత్తం జీవో నెంబర్ 610ను విడుదల చేసింది.

32. కింది వాక్యాల్లో సరైనవి గుర్తించండి.
ఎ. తెలంగాణ తొలి గిరిజన పోరాటం 1857లో రాజ్‌గోండ్ నాయకత్వంలో ప్రారంభమైంది
బి. ఈ గిరిజన పోరాటాన్ని సేనాని కల్నల్ రాబర్ట్ పూర్తిగా అణిచివేశాడు
1) ఎ 2) బి
3) ఎ, బి 4) ఎ, బి సరికాదు

33. రైతాంగ పోరాటంలో కీలకఘట్టంగా పరిగణించే జగిత్యాల జైత్రయాత్ర జరిగిన రోజును గుర్తించండి.
1) 1978, అక్టోబర్ 9
2) 1978, సెప్టెంబర్ 9
3) 1978, నవంబర్ 9
4) 1978, ఆగస్టు 9

34. కుమ్రం భీం తిరుగుబాటుకు సంబంధించి సరైన వాక్యాలను గుర్తించండి.
ఎ. కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా సంకేపల్లిలో జన్మించాడు
బి. రాజ్‌గోండ్ స్ఫూర్తితో గిరిజనులపై జరిగే అకృత్యాలను ఎదిరించాడు
సి. కుమ్రం భీం తిరుగుబాటు దశాబ్ద కాలం కొనసాగింది
1) ఎ, సి 2) బి, సి
3) ఎ, బి 4) పైవేవీ సరైనవి కావు

35. కుమ్రం భీం ఏర్పాటు చేసిన గోండ్వానా రాజ్యంలో లేని గ్రామాన్ని గుర్తించండి.
1) జోడేఘాట్ 2) సంకేపల్లి
3) బాబేఝరి 4) నర్సాపూర్

36. కింది సంస్థలు వాటి స్థాపకులను జతపరచండి.
ఎ. తెలంగాణ పీపుల్స్ కన్వెన్షన్ 1. మల్లికార్జున
బి. తెలంగాణ కార్యాచరణ సమితి 2. టీ పురుషోత్తమరావు
సి. తెలంగాణ పరిరక్షణ కమిటీ 3. మదన్ మోహన్
డి. తెలంగాణ ఉద్యమ సమితి 4. కాటం లక్ష్మీనారాయణ
1) ఎ–3, బి–1, సి–4, డి–2
2) ఎ–4, బి–3, సి–2, డి–1
3) ఎ–2, బి–3, సి–1, డి–4
4) ఎ–1, బి–2, సి–3, డి–4

37. తెలంగాణ అమరవీరుల స్థూపానికి సంబంధించి సరికానిది గుర్తించండి.
1) దీన్ని ఎక్కా యాదగిరిరావు చెక్కారు
2) దీనిపై భాగంలో అశోక ధర్మ చక్రాన్ని చెక్కారు
3) ఇది సాంచీ స్థూపాన్ని తలపించేలా ఉంటుంది
4) దీన్ని 1946–51 నాటి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో అమరులైన వారి జ్ఞాపకార్థంగా నిర్మించారు

38. మూసీ నది ఎక్కడ ఆరంభం అవుతుంది?
1) బాలాఘాట్ కొండలు
2) హార్స్‌లీ కొండలు
3) సాత్మాల కొండలు
4) అనంతగిరి కొండలు

39. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అతి పురాతన ఆనకట్ట ?
1) సింగూరు డ్యామ్
2) నిజాంసాగర్ డ్యామ్
3) లోయర్ మానేరు డ్యామ్
4) జూరాల డ్యామ్

40. 1969 తెలంగాణ ఉద్యమంలో తొలి అమరుడు 17 సంవత్సరాల విద్యార్థి శంకర్ ఎలా, ఎక్కడ మరణించాడు?
1) సదాశివపేటలో జరిగిన పోలీస్ కాల్పుల్లో
2) ఖమ్మంలో ఆమరణ నిరాహార దీక్ష పిలుపులో
3) ఖమ్మంలో జరిగిన పోలీస్ కాల్పుల్లో
4) హైదరాబాద్‌లో జరిగిన పోలీస్ కాల్పుల్లో

41. తెలంగాణ ఉద్యమానికి సంబంధించి ముఖ్యమైన సదస్సులు, అవి జరిగిన తేదీలను జతపరచండి.
ఎ. భువనగిరి సభ 1. 1997, జనవరి 10
బి. సూర్యాపేట డిక్లరేషన్ 2. 1997, డిసెంబర్ 29
సి. అశోక టాకీస్ సదస్సు 3. 1997, మార్చి 9
డి. వరంగల్ డిక్లరేషన్ 4. 1997, ఆగస్టు 11
1) ఎ–3, బి–4, సి–1, డి–2
2) ఎ–1, బి–2, సి–3, డి–4
3) ఎ–2, బి–3, సి–4, డి–1
4) ఎ–4, బి–3, సి–2, డి–1

42. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనకు మద్దతుగా వివిధ దేశాల్లో ప్రారంభమైన సంస్థలను, వాటి స్థాపకులను జతపరచండి.
ఎ. తెలంగాణ ఎన్ఆర్ఐ ఫోరం 1. కే సుబ్బారావు
బి. తెలంగాణ అసోసియేషన్ ఆఫ్ సౌత్ ఆఫ్రికా 2. వేణుగోపాల్
సి. తెలంగాణ నాన్ రెసిడెన్ట్ అసోసియేషన్ 3. నూకల వెంకటేశ్వర రెడ్డి
డి. మెల్‌బోర్న్ తెలంగాణ ఫోరం 4. వెంకట యోగి
1) ఎ–1, బి–2, సి–3, డి–4
2) ఎ–2, బి–1, సి–4, డి–3
3) ఎ–3, బి–2, సి–1, డి–4
4) ఎ–4, బి–3, సి–2, డి–1

43. తెలంగాణను సాధించడానికి ప్రొఫెసర్ కే జయశంకర్ ప్రతిపాదించిన మూడు ప్రధాన అంశాలు?
1) రాస్తారోకో, ఆర్థిక మూలాలను నిరోధించుట, పార్లమెంటులో బిల్లు
2) మిలియన్ మార్చ్, సకలజనుల సమ్మె, సాగరహారం
3) తెలంగాణ ఎమ్మెల్సీల రాజీనామా, రాజ్యాంగ సంక్షోభం, జాతీయ పార్టీల ఆమోదం
4) అవగాహన, ఉద్యమం, రాజకీయ ప్రక్రియ

44. కింది వాటిలో సరైన వాక్యాలను గుర్తించండి.
ఎ. ప్రథమంగా దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు పొందిన తెలంగాణ నటుడు – పైడి జయరాజ్
బి. తెలంగాణ వారు గర్వించదగ్గ ఛాయా చిత్రకారులు – రాజన్ బాబు
సి. మండి సినిమా కథా వస్తువు – హైదరాబాద్‌లోని వేశ్యల కథ
డి. తెలంగాణ భాషలో సింగిడి అంటే ఇంద్రధనస్సు
1) ఎ, బి, సి 2) బి, సి, డి
3) ఎ, బి, డి 4) పైవన్నీ సరైనవే

45. ఇజారా, పాన్ మక్తా, సర్ఫేఖాస్ అనే పదాలు వేటికి సంబంధించినవి?
1) నిజాం పాలన కాలంలో అధికారుల హోదాలు
2) నిజాం పాలన కాలంలో రెవెన్యూ కేంద్రాల పేర్లు
3) నిజాం పాలన కాలంలో సాగునీటి ప్రాజెక్టుల పేర్లు
4) నిజాం పాలన కాలం నాటి వివిధ రకాల భూ యాజమాన్యం

46. సకల జనుల సమ్మె గురించి కింది వాటిలో సరికానిది గుర్తించండి.
1) కరీంనగర్‌లో జరిగిన సభలో టీజేఏసీ ఈ నిర్ణయాన్ని తీసుకున్నాయి
2) 2011, సెప్టెంబర్ 13 నుంచి అక్టోబర్ 24 వరకు 42 రోజులు ఉద్యోగులు సమ్మె చేశారు
3) 2011, సెప్టెంబర్ 24న రైల్ రోకో కార్యక్రమం నిర్వహించారు
4) 2011, అక్టోబర్ 1న ఢిల్లీ బాపూ ఘాట్ దగ్గర మౌన ప్రదర్శన

47. సోనియాగాంధీ అధ్యక్షతన జరిగిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో తీసుకున్న ముఖ్య నిర్ణయాలను గుర్తించండి.
ఎ. పది జిల్లాలతో కూడిన తెలంగాణ ఏర్పాటు
బి. పోలవరం ప్రాజెక్టుకు జాతీయ హోదా
సి. ఆంధ్రులు రాజధాని ఏర్పాటు చేసుకోవడానికి ఆర్థిక సహాయం
డి. రెండు రాష్ట్రాలకు ఐదు సంవత్సరాల పాటు హైదరాబాద్ ఉమ్మడి రాజధాని
1) ఎ, బి, సి 2) బి, సి, డి
3) ఎ, బి, డి 4) పైవన్నీ సరైనవే

48. శ్రీకృష్ణ కమిటీ సభ్యులకు సంబంధించి కింది వాటిని జతపరచండి.
ఎ. రవీందర్ కౌర్ 1. ఆర్థిక శాస్త్రవేత్త
బి. రణబీర్ సింగ్ 2. మాజీ హోంశాఖ కార్యదర్శి
సి. అబూ సలే షరీఫ్ 3. ఐఐటీ ఢిల్లీ ప్రొఫెసర్
డి. వినోద్ కుమార్ దుగ్గల్ 4. నల్సార్ యూనివర్సిటీ వీసీ
1) ఎ–3, బి–4, సి–1, డి–2
2) ఎ–1, బి–2, సి–3, డి–4
3) ఎ–2, బి–3, సి–4, డి–1
4) ఎ–4, బి–3, సి–2, డి–1

49. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు విషయంలో కింది వాటిలో సరికానిది గుర్తించండి.
1) 2014, ఫిబ్రవరి 19న ముఖ్యమంత్రి కిరణ్ కుమార్‌రెడ్డి రాజీనామా చేశారు
2) 2014, ఫిబ్రవరి 20న రాజ్యసభలో చిదంబరం బిల్లును ప్రవేశపెట్టారు
3) 2014, మార్చి 1న రాష్ట్రపతి ఆంధ్రప్రదేశ్ పునర్విభజన బిల్లును ఆమోదించారు
4) రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ పీజే కురియన్ మూజువాణి ఓటు నిర్వహించి ఆమోదం పొందినట్లు ప్రకటించారు

50. శ్రీకృష్ణ కమిటీ కేంద్రానికి రహస్యంగా సమర్పించిన అధ్యాయాన్ని బహిర్గతం చేయాలని తీర్పు చెప్పిన న్యాయమూర్తి ?
1) జస్టిస్ కే లక్ష్మణ్
2) జస్టిస్ జే శ్రీదేవి
3) జస్టిస్ సుభాషణ్ రెడ్డి
4) జస్టిస్ ఎల్ నరసింహా రెడ్డి

సమాధానాలు

28.2	29.4	30.1	31.1
32.3	33.2	34.1	35.2
36.1	37.4	38.4	39.2
40.1	41.1	42.2	43.4
44.4	45.4	46.4	47.1
48.1	49.2	50.4	

డా.మంతెన రవికుమార్
విషయనిపుణులు
ఆలూర్,నిజామాబాద్

గ్రూప్స్ ప్రత్యేకం
తెలంగాణ చరిత్ర